RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

ఎమ్మెల్యేల విచారణ: తీర్పు రిజర్వ్ చేసిన స్పీకర్ 2

| నిజామాబాద్ Nizamabad | సంపుటి : 03 Vol: 03 | సంచిక : 50 Vol: 50 | మార్చి 08 ఆదివారం 2026 March 08 Sunday 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి Editor : rachamallu madhavi | పేజీలు 08 Pages 08 | వెల : రూ. 6.00 Cost: Rs 6.00 |
|---|---|---|---|---|---|---|

## గల్ఫ్ దేశాలకు ఇరాన్ క్షమాపణలు

### 'మా దాడులు ఉద్దేశపూర్వకం కాదు'



**టెహ్రాన్, మార్చి 7 జన సంఘర్షణ**
గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజిష్కియాన్ కీలక ప్రకటన చేశారు. పొరుగు దేశాలపై క్షిపణులు మరియు డ్రోన్లతో దాడులు చేయాలన్న ఉద్దేశం తమకు లేదని స్పష్టం చేస్తూ, ఆయా దేశాలకు ఆయన క్షమాపణలు తెలిపారు. పొరుగు దేశాల భూభాగాల నుండి ఇరాన్‌పై దాడులు జరగనంత కాలం, తాము కూడా ఎవరిపై దాడి చేయబోమని ఆయన హామీ ఇచ్చారు. ఇరాన్ తాత్కాలిక నాయకత్వ మండలి ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. గల్ఫ్ ప్రాంతంలోని అమెరికా

మిగతా 2వ పేజిలో..

## మహిళల రక్షణ సమాజ బాధ్యత

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 7 జన సంఘర్షణ :**
మహిళల భద్రత అనేది కేవలం చట్టాలతోనే సాధ్యం కాదని, అది సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జేఎన్‌టీయూ ఆడిటోరియంలో నిర్వహించిన 'స్టాండ్ విత్ హర్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదిగినప్పుడే రాష్ట్రం మరియు దేశం బలోపేతం అవుతాయని ఆకాంక్షించారు. కేవలం ఒక రోజు మహిళా దినోత్సవం జరుపుకున్నంత మాత్రాన బాధ్యత తీరిపోదని, వారి పట్ల గౌరవం నిరంతరం ఉండాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగానే 'మహిళా శక్తి' పథకాన్ని అమలు చేస్తున్నట్లు సీఎం వివరించారు. మహిళలు

మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రపతికే అవమానమా? ఇది అత్యంత విచారకరం

### మమతా ప్రభుత్వంపై ప్రధాని మోదీ ధ్వజం

న్యూఢిల్లీ, మార్చి 7:
పశ్చిమ బెంగాల్ పర్యటనకు వెళ్లిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎదురైన చేదు అనుభవంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అంతర్జాతీయ సంతాల్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనేందుకు వెళ్లిన రాష్ట్రపతి పట్ల తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించిన తీరును ఆయన తప్పుబట్టారు. ఇది ప్రజాస్వామ్యానికి సిగ్గుచేటని, గతంలో ఎన్నడూ ఇలాంటి సంఘటనలు జరగలేదని మమతా బెనర్జీ ప్రభుత్వంపై మండిపడ్డారు. గిరిజన వర్గాల సాధికారతపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరి మనోభావాలను దెబ్బతీసేలా ఈ చర్య ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రపతి వెలిబుచ్చిన ఆవేదన దేశ ప్రజలందరినీ కలిచివేసిందని మోదీ తన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. బెంగాల్ ప్రభుత్వం అన్ని హద్దులు దాటిందని, రాష్ట్రపతికి



## ఏఐ ఆర్థిక ఆవిష్కరణలకు హైదరాబాద్ గ్లోబల్ హబ్

### మంత్రి శ్రీధర్ బాబు



## ఖమేనీ నలుగురు కుమారులు క్షేమం

### ఆన్‌లైన్‌లో ఫోటోలు విడుదల

**టెహ్రాన్, మార్చి 7 జన సంఘర్షణ :** ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మరణించారన్న వార్త మధ్యప్రాచ్యంలో తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో ఖమేనీతో

మిగతా 2వ పేజిలో..

## మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగుబాటుకు రంగం సిద్ధం..?

హైదరాబాద్, మార్చి 7 జన సంఘర్షణ :
దశాబ్దాల కాలంగా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు అగ్రనేత గణపతి త్వరలోనే జనజీవన స్రవంతిలో కలిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఆయన ఇప్పటికే తెలంగాణ పోలీసుల టచ్‌లోకి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. శనివారమే ఆయన లొంగిపోతారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగినప్పటికీ, సాంకేతిక కారణాల వల్ల అది సాధ్యపడలేదు. అయితే మరో వారం, పది రోజుల్లో గణపతి లొంగిపోయే అవకాశం

మిగతా 2వ పేజిలో..

# మహిళల రక్షణ సమాజ బాధ్యత

**మొదటిపేజీ తరువాయి..** పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్న సంకల్పంతో ఆర్టీసీలో వెయ్యి బస్సులకు మహిళలనే యజమానులను చేశామని, అలాగే జిల్లాల్లోని పెట్రోల్ బంకుల నిర్వహణ బాధ్యతలను కూడా మహిళా సంఘాలకే అప్పగిస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసి ప్రభుత్వానికి విక్రయించేలా ప్రోత్సహిస్తున్నామని, తద్వారా వారు విద్యుత్ రంగంలో అదానీ, అంబానీల స్థాయిలో పోటీ పడేలా ప్రభుత్వం బాటలు వేస్తోందని కొనియాడారు.
నేటి సమాజంలో సోషల్ మీడియా వేదికగా మహిళలపై వేధింపులు పెరగడం పట్ల ముఖ్యమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. మార్ఫింగ్ ఫోటోలు, ఫేక్ వీడియోలతో మహిళలను ఇబ్బందులకు గురిచేసే సైబర్ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాలేజీలు, పబ్లిక్ ప్రాంతాల్లో మహిళలపై వేధింపులు జరుగుతున్నప్పుడు సమాజం చూస్తూ ఊరుకోకూడదని, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యం ప్రతి ఒక్కరిలో రావాలని పిలుపునిచ్చారు. చూసీచూడనట్లు వ్యవహరించడం కూడా నేరాన్ని ప్రోత్సహించడమేనని ఆయన అభిప్రాయపడ్డారు.
తెలంగాణను దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం పునరుద్ఘాటించారు. ఇప్పటికే రాష్ట్రంలో చీఫ్ సెక్రటరీ వంటి కీలక పదవుల్లో మహిళలకు అవకాశం కల్పించామని, అలాగే దేశంలోనే తొలి మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టి తమ నిబద్ధతను చాటుకున్నామని గుర్తు చేశారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళల్లో స్వేచ్ఛ పెరిగిందని, రేషన్ కార్డుల నుంచి ఇళ్ల కేటాయింపుల వరకు అన్నీ మహిళల పేరు మీదే ఇస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీఎం 'స్టాండ్ విత్ హర్' బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సభలో డీజీపీ శివధర్ రెడ్డి, సీపీ సజ్జనార్, సినీ నటుడు సాయి దుర్గతేజ్ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాలకు ఇరాన్ క్షమాపణలు

**మొదటిపేజీ తరువాయి..** సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ జరుపుతున్న దాడుల వల్ల పొరుగు దేశాల్లో నెలకొన్న అనిశ్చితికి తాను వ్యక్తిగతంగా, దేశం తరపున విచారం వ్యక్తం చేస్తున్నట్లు ఏఎఫ్‌పీ వార్తా సంస్థకు ఇచ్చిన ప్రకటనలో పెజెష్కియాన్ పేర్కొన్నారు. అయితే, ఒకవైపు పొరుగు దేశాలకు శాంతి వచనాలు పలుకుతూనే, అమెరికా-ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలవంచే ప్రసక్తే లేదని పెజెష్కియాన్ గట్టిగా చెప్పారు. ఇరాన్ ప్రజలు ఎన్నటికీ లొంగిపోరని, తమ దేశ రక్షణ కోసం ఎంతటి త్యాగాలకైనా సిద్ధమని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్‌ను లొంగదీసుకోవాలని చూసే వారు ఎప్పటికీ విజయం సాధించలేరని ధీమా వ్యక్తం చేశారు.

## రాష్ట్రపతికే అవమానమా?

## ఇది అత్యంత విచారకరం

**మొదటిపేజీ తరువాయి..** జరిగిన ఈ అవమానానికి అక్కడి ప్రభుత్వ యంత్రాంగమే పూర్తి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఉత్తర బెంగాల్‌లోని సిలిగురిలో జరిగిన ఈ అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు హాజరయ్యేందుకు వచ్చిన రాష్ట్రపతికి ప్రోటోకాల్ ప్రకారం ముఖ్యమంత్రి గానీ, మంత్రులు గానీ, కనీసం సీనియర్ అధికారులు గానీ స్వాగతం పలకకపోవడం గమనార్హం. అంతేకాకుండా, ముందుగా నిర్ణయించిన సదస్సు వేదికను భద్రతా కారణాల సాకుతో చివరి నిమిషంలో మార్చడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
ఈ పరిణామాలపై రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరుకు కారణమేమిటో వారికే తెలియాలని, అయితే తన మనసులో మమతా బెనర్జీపై ఎలాంటి ద్వేషం లేదని స్పష్టం చేశారు. మమత తనకు సోదరితో సమానమని, తాను కూడా బెంగాల్ కూతుర్నేనని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్రపతి పర్యటనకు ప్రభుత్వం కనీస సహకారం అందించకపోవడం ఇప్పుడు దేశవ్యాప్తంగా రాజకీయ దుమారం రేపుతోంది.

# ఖమేనీ నలుగురు కుమారులు క్షేమం

**మొదటిపేజీ తరువాయి..** పాటు ఆయన కుమారుల్లో ఒకరు కూడా ప్రాణాలు కోల్పోయినట్లు తొలుత ప్రచారం జరిగినప్పటికీ, తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం ఆయన నలుగురు కుమారులు సురక్షితంగా ఉన్నట్లు తెలుస్తోంది. దీనికి సంబంధించి ముస్తాఫా ఖమేనీ, మొజ్తబా ఖమేనీ, మసూద్ ఖమేనీ, మెయిసమ్ ఖమేనీలు క్షేమంగా ఉన్నారనేలా కొన్ని ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఖమేనీ మరణం తర్వాత ఇరాన్ తదుపరి సుప్రీం లీడర్ ఎంపిక కోసం కసరత్తు జరుగుతున్న తరుణంలో ఈ ఫోటోలు బయటకు రావడం ప్రాధాన్యత సంతరించుకుంది. అలీ ఖమేనీ తన వ్యక్తిగత జీవితాన్ని ఎప్పుడూ అత్యంత రహస్యంగా ఉంచేవారు. తన కుటుంబ సభ్యులతో ఆయన బహిరంగంగా కనిపించడం చాలా అరుదు. రాజకీయాలకు తన కుమారులను దూరంగా ఉంచినప్పటికీ, ఒకరిద్దరు మాత్రం తెరవెనుక కొంత ప్రభావం చూపే వారని సమాచారం. ఖమేనీ భార్య మన్సూరే ఖోజస్తే బాఘెర్జాదే కూడా ఎప్పుడూ ప్రచారానికి దూరంగానే ఉండేవారు. 1964లో ఖమేనీని వివాహం చేసుకున్న ఆమె, ఇరాన్ ఇస్లామిక్ విప్లవం వంటి సంక్లిష్ట సమయాల్లో ఆయనకు వెన్నుదన్నుగా నిలిచారు.
మరోవైపు, ఖమేనీ వారసుడిగా ఎవరు బాధ్యతలు చేపట్టినా వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ హెచ్చరించారు. ఇరాన్ ప్రభుత్వం నియమించే ఏ నాయకుడినైనా తాము లక్ష్యంగా చేసుకుంటామని, వారు ఎక్కడ దాక్కున్నా అంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ ఉత్కంఠ భరిత పరిస్థితుల మధ్య, ఖమేనీ రెండో కుమారుడు మజ్తబాను తదుపరి సుప్రీం నేతగా ఇరాన్ అసెంబ్లీలోని కీలక సభ్యులు ఎన్నుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఖమేనీ మరణంతో ఇరాన్ ప్రతీకార చర్యలకు దిగే అవకాశం ఉందన్న ఆందోళనలు ప్రపంచవ్యాప్తంగా వ్యక్తమవుతున్నాయి.

# మావోయిస్టు అగ్రనేత గణపతి లొంగిబాటుకు రంగం సిద్ధం..?

**మొదటిపేజీ తరువాయి..** ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై మరింత స్పష్టత కోసం ఒక ప్రత్యేక పోలీస్ బృందం నేపాల్, ఫిలిప్పీన్స్ దేశాలకు వెళ్లనున్నట్లు సమాచారం. గణపతి గనుక లొంగిపోతే ఆయనకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే హామీ ఇచ్చారు. మరోవైపు, శనివారం రాష్ట్ర రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఏకంగా 130 మంది మావోయిస్టులు సామూహికంగా లొంగిపోయారు. దేవ్‌జీ నేతృత్వంలోని పీఎల్‌జీఏ (గాం-గాం) కమిటీ మొత్తం తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించి జనజీవన స్రవంతిలోకి వచ్చింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. అగ్రనేత గణపతి కూడా అనారోగ్య కారణాల దృష్ట్యా అజ్ఞాతాన్ని వీడి లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి పిలుపునిచ్చిన కొన్ని గంటల్లోనే గణపతి పోలీసులతో సంప్రదింపులు జరుపుతున్నారనే వార్తలు రావడం గమనార్హం.
రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఈ పరిణామాలపై స్పందిస్తూ.. నేటితో తెలంగాణలో మావోయిస్టు రాష్ట్ర కమిటీ దాదాపు అంతర్ధానమైందని ప్రకటించారు. ప్రస్తుతం తెలంగాణకు చెందిన ఏడుగురు మావోయిస్టులు మాత్రమే మిగిలి ఉన్నారని, వారు కూడా ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని తెలిపారు. అగ్రనేత గణపతి ప్రస్తుతం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం ఉందని, మానవీయ కోణంలో ఆయన లొంగిపోవాలని కోరుతున్నట్లు డీజీపీ పేర్కొన్నారు. లొంగిపోయిన 130 మందిని సురక్షితంగా తీసుకురావడానికి పోలీస్ శాఖ ఎంతో శ్రమించిందని, వీరందరికీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం పునరావాసం కల్పిస్తామని ఆయన వెల్లడించారు.

# ఏఐ ఆర్థిక ఆవిష్కరణలకు హైదరాబాద్ గ్లోబల్ హబ్

**హైదరాబాద్, మార్చి 7:**
కృత్రిమ మేధ ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ నగరం ప్రపంచ స్థాయి కేంద్రంగా ఎదుగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్‌లో 'ఫిక్కీ' ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎఫ్‌ఓల సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన ప్రముఖ ఆర్థిక సంస్థలు తమ ఆవిష్కరణలు మరియు ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపించేందుకు హైదరాబాద్‌ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకుంటున్నాయని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. సాంకేతికత అనేది కేవలం కంపెనీ ఖర్చులను లెక్కించే స్థాయి నుంచి, నేడు అత్యుత్తమ ఆర్థిక నిర్ణయాలు తీసుకునే స్థాయికి చేరిందని మంత్రి వివరించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో అత్యంత పటిష్టమైన 'ఫైనాన్షియల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్' ఉందని, వ్యాన్‌గార్డ్, యుబిఎస్, బ్యాంక్ ఆఫ్ అమెరికా, జెపి మోర్గాన్ చేస్ వంటి అంతర్జాతీయ దిగ్గజ సంస్థలు ఇక్కడ భారీ అనలిటిక్స్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయని తెలిపారు. నగరంలోని సుమారు 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు 3 లక్షల మందికి పైగా నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నాయని, తెలంగాణ ఐటీ ఎగుమతులు ఏటా 40 బిలియన్ డాలర్లకు చేరుకోవడం గర్వకారణమని ఆయన కొనియాడారు. రాష్ట్రంలో ఏఐ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఏఐ సిటీ, ఫ్యూచర్ సిటీ మరియు వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను చేపడుతోందని శ్రీధర్ బాబు వెల్లడించారు. డిజిటల్ యుగంలో సీఎఫ్‌ఓల పాత్ర కేవలం లెక్కలకే పరిమితం కాకుండా, డేటా ఆధారిత పెట్టుబడులకు మార్గనిర్దేశం చేసే స్థాయికి పెరిగిందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సదస్సులో మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కె.వి. చౌదరి, విజ్ఞానజ్యోతి సంస్థల అధ్యక్షుడు దగ్గుబాటి సురేష్ బాబు, ఫిక్కీ సీఎఫ్ఓ కౌన్సిల్ చైర్మన్ రజనీష్ జైన్, మాజీ డీజీపీ అనురాధ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## కామారెడ్డిలో చిన్నారుల మిస్సింగ్ కలకలం

## పదేళ్ల లోపు ఐదుగురు చిన్నారులు అదృశ్యం

**రంగంలోకి దిగిన పోలీసులు**

**కామారెడ్డి, మార్చి7 :** కామారెడ్డి పట్టణంలోని గంటల వ్యవధిలోనే చిన్నారుల మిస్సింగ్ కలకలం రేపుతోంది. 24 గంటల వ్యవధిలో ఐదుగురు చిన్నారులు అదృశ్యం కావడం ఆందోళనకు గురిచేస్తోంది. అదృశ్యం అయిన వాళ్ళంతా 10 ఏళ్ల లోపు పిల్లలే. కామారెడ్డి పట్టణంలోని సంగి కాలనీకి చెందిన సింహాద్రి(10), విజయ్(9) అనే ఇద్దరు చిన్నారులు శుక్రవారం ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. సాయంత్రం దాటినా పిల్లలు రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లిదండ్రులు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరోవైపు.. ఆర్బీ నగర్ కాలనీకి చెందిన అక్కాచెల్లెళ్లు అదృశ్యం కావడం మరింత భయాందోళనకు గురిచేస్తోంది. సిఫాత్(8), ఆయాత్(7), మరియం(5) అనే ముగ్గురు పిల్లలను వారి తండ్రి ఆటోలో తీసుకువెళ్లి ఒక షాపు వద్ద వదిలిపెట్టాడు. కొద్దిసేపటి తర్వాత తిరిగి వచ్చి చూసేసరికి అక్కడ వాళ్లు కనిపించకుండా పోయారు. చిన్నారు అదృశ్యంపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు. బాధిత కుటుంబాల ఇంటికి వద్దకు వెళ్లిన కామారెడ్డి అడిషనల్ ఎస్పీ చైతన్య రెడ్డి వివరాలు సేకరించారు. కామారెడ్డి పట్టణ సీఐ నరహరి, కామారెడ్డి రూరల్ సీఐ రామన్ ఆధ్వర్యంలో పోలీసులు 3 బృందాలుగా ఏర్పడి సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు చేపట్టరు.

## ఎమ్మెల్యేల విచారణ

# తీర్పు రిజర్వ్ చేసిన స్పీకర్

హైదరాబాద్, మార్చి 7: తెలంగాణ రాజకీయాల్లో గత ఏడాది కాలంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్న ఎమ్మెల్యేల ఫిరాయింపుల వ్యవహారం చిట్టచివరి అంకానికి చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ శనివారం తుది విచారణను పూర్తి చేశారు. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు విధించిన గడువు నేటితో ముగియనుండటంతో, స్పీకర్ వెలువరించబోయే నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా సర్వత్రా ఆసక్తి నెలకొంది.
ప్రధానంగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లపై స్పీకర్ చాంబర్‌లో సుదీర్ఘంగా విచారణ జరిగింది. ఫిరాయింపులకు పాల్పడ్డారంటూ నమోదైన ఫిర్యాదులపై ఉభయ పక్షాల న్యాయవాదులు తమ వాదనలను వినిపించారు. ఇప్పటికే మొత్తం పది మంది ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించగా, వారిలో ఎనిమిది మంది ఎమ్మెల్యేలకు స్పీకర్ కార్యాలయం క్లీన్ చీట్ ఇచ్చినట్లు సమాచారం. అయితే, దానం నాగేందర్ మరియు కడియం శ్రీహరిల కేసుల్లో మాత్రం వాదనలు విన్న అనంతరం స్పీకర్ తన తీర్పును రిజర్వ్‌లో ఉంచారు.
సుప్రీంకోర్టు గడువు ముగియనున్న నేపథ్యంలో, ఈ ఇద్దరు ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోబోతున్నారనేది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. విచారణ ప్రక్రియ అంతా ముగిసిందని, త్వరలోనే తుది నిర్ణయాన్ని ప్రకటిస్తామని స్పీకర్ కార్యాలయ వర్గాలు వెల్లడించాయి.

# కల్తీ నెయ్యి కేసులో విజయభాస్కర్‌రెడ్డికి చుక్కెదురు

**ముందస్తు బెయిల్ పిటిషన్ తిరస్కరించిన హైకోర్టు**

అమరావతి, మార్చి7 : కల్తీ నెయ్యి కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీలో డెయిరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట దక్కలేదు. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు పూర్తయి ప్రాథమిక చార్జ్ షీట్ దాఖలు చేయడంతో బెయిల్ ఇవ్వాలని మోహన్ రెడ్డి వాదించారు. హవాలా మార్గంలో పిటిషనర్‌కు 75 లక్షల రూపాయలు అందాయని సీబీఐ తరఫు న్యాయవాది సురేష్ కుమార్ కోర్టుకు వివరించారు. కాగా, సికింద్రాబాద్‌కు చెందిన విజయభాస్కర్‌రెడ్డిని టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన కేసులో నిందితుడిగా(ఏ34) చేరుస్తూ గత నవంబరు 23న నెల్లూరు ఏసీబీ కోర్టులో సిట్ మెమో దాఖలు చేసింది. అర్హత లేని డెయిరీలకు సహకరించడం ద్వారా ఆయా సంస్థల నుంచి ఆయన భారీగా లబ్ధి పొందారని సిట్ తెలిపింది. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డెయిరీ ఎండీ జగ్‌మోహన్ గుప్తా నుంచి రూ. 2.50లక్షలు లంచంగా తీసుకున్నారని వెల్లడించింది. ఆల్ఫా డెయిరీ ప్రతినిధుల నుంచి 8 గ్రాముల గోల్డ్ కాయిన్.. వైష్ణవి, భోలేబాబా, మాల్‌గంగా, ప్రీమియర్ ఫుడ్స్ తదితర డెయిరీల నుంచి హైదరాబాద్‌లోని హవాలా ఏజెంట్ ద్వారా మొత్తం రూ. 83 లక్షలు లంచంగా తీసుకున్నారని ఆరోపించింది.

# పాలల్లో విష రసాయనాలు మిళితం

**ఎంసీల్ పూత కారణంగా రసాయనాల ఉత్పత్తి**

**అవి పాలల్లో కలవడంతో విషపూరితంగా మార్పు**

**ఫోరెన్సిక్ ల్యాబ్ రిపోర్టు వెల్లడి**

**అమరావతి, మార్చి7 :** రాజమండ్రిలో కల్తీ పాల మరణాలపై ఫోరెన్సిక్ ల్యాబ్ సంచలన విషయాలు వెల్లడించింది. ఈ కేసులో ఐదుగురి మరణాలకు సంబంధించిన ల్యాబ్‌ల నుంచి వచ్చిన తుది రిపోర్టును శనివారం అధికారులు వెల్లడించారు. ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం.. పాల వ్యాపారి సరఫరా చేసిన పాలలో 'విషపూరిత కెమికల్ కలిసినట్లు నిర్ధారణ అయ్యింది. రసాయనాలు కలిసిన కల్తీ పాలను తాగడం వల్ల బాధితుల కిడ్నీలు పూర్తిగా దెబ్బతిని వారు మరణించినట్లు అధికారులు వెల్లడించారు. కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన అడ్డాల గణేశ్వరరావు 'వరలక్ష్మి పాల కేంద్రం' పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పాలను నిల్వ చేసే ఫ్రీజర్ లీక్ అవ్వడంతో, ఆ ప్రదేశంలో ఎం-సీల్ తో అతికించాడు. అయితే, గత నెల 15వ తేదీన పాల కేంద్రంలోని పాలు చేదుగా ఉన్నాయని కొంతమంది ఖాతాదారులు ఫిర్యాదు చేసినప్పటికీ, వ్యాపారి నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మరుసటి రోజు కూడా అవే పాలను రాజమండ్రిలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేశాడు. ఫ్రీజర్ నుంచి లీక్ అయిన రసాయనాలు పాలలో కలవడం వల్లే అవి విషతుల్యంగా మారినట్లు దర్యాప్తులో తేలింది. పోలీసులు అక్కడ ఉన్న ఫ్రిజర్‌తో పాటు ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపగా ఈ షాకింగ్ నిజాలు

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం | తెలుగు దినపత్రిక
ఆదివారం
08 మార్చి 2026

# ఇసుక అక్రమ రవాణా నిరోధానికి సాలూర వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు

- కలెక్టర్ తో కలిసి ప్రారంభించిన టీ.జి.ఎం.డీ.సీ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా






**బోధన్ . మార్చి 7. (జన సంఘర్షణ)**

పొరుగు రాష్ట్రాల నుండి ఇసుక అక్రమ రవాణాను పూర్తి స్థాయిలో అడ్డుకునేందుకు వీలుగా తెలంగాణ రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ పకడ్బందీ చర్యలు చేపట్టింది. నిజామాబాద్ జిల్లా సరిహద్దులోని సాలూర వద్ద టీ.జీ.ఎం.డీ.సీ ఆధ్వర్యంలో ఇంటర్ స్టేట్ చెక్ పోస్ట్ ను నెలకొల్పారు. కలెక్టర్ ఇలా త్రిపాఠితో కలిసి రాష్ట్ర ఖనిజ అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భవేష్ మిశ్రా చెక్ పోస్ట్ ను శనివారం లాంచనంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ చెక్ పోస్ట్ వద్ద వేయింగ్ మెషిన్ తో ఇసుక వాహనాల తనిఖీలు నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. తద్వారా అక్రమ ఇసుక రవాణాతో పాటు, ఓవర్ లోడింగ్ ను సైతం నిరోధించేందుకు ఆస్కారం కలిగిందని ఎం.డీ భవేష్ మిశ్రా ఈ సందర్భంగా వెల్లడించారు. ఆన్లైన్ లో బుకింగ్ చేసుకుని మహారాష్ట్ర నుండి నిర్ణీత పరిమాణంలో నిబంధనలకు అనుగుణంగా ఇసుకను తరలించవచ్చని, అయితే సాలూర చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. ఇదివరకు చెక్ పోస్ట్ లేకపోవడం వల్ల ఇసుక రవాణా విషయంలో పలు అక్రమాలు జరిగేవని, ఈసారి అలాంటి వాటికి ఆస్కారం లేకుండా రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన సాలూర వద్ద జిల్లా యంత్రాంగం సహకారంతో ప్రత్యేకంగా చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల అక్రమ ఇసుక రవాణాను అడ్డుకోవడంతో పాటు తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరనుందని తెలిపారు. అంతేకాకుండా ఓవర్ లోడ్ సమస్యను నిరోధించడం ద్వారా రోడ్లు చెడిపోకుండా, రోడ్డు ప్రమాద సంఘటనలు జరుగకుండా నిలువరించవచ్చని అన్నారు. అదేవిధంగా నిజామాబాద్ కు సమీపంలోనే మహారాష్ట్ర ఇసుక క్వారీలు ఉన్నందున ఇసుక అవసరమైన వారికి తక్కువ ధరకే ఇసుక లభ్యం అయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. మంజీరాలో ఇసుక తవ్వకాలకు సంబంధించి సరిహద్దు సమస్య తలెత్తకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పకడ్బందీ చర్యలు తీసుకున్నామని తెలిపారు. తెలంగాణ భూభాగాన్ని గుర్తిస్తూ స్పష్టంగా సరిహద్దులు ఏర్పాటు చేశామని అన్నారు. ఇసుక అక్రమ రవాణా విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరిస్తోందని, ఇటీవల కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలోనూ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని ఆదేశించడం జరిగిందని గుర్తు చేశారు. ఇసుక తవ్వకం, రవాణాలో పారదర్శకత కోసం ప్రభుత్వం ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, ఇప్పటికే నిజామాబాద్ సహా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని అమలు చేస్తున్నామని ఎం.డీ భవేష్ మిశ్రా గుర్తు చేశారు. ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా చెక్ పోస్ట్ నిర్వహణ సజావుగా జరగాలని, గట్టి నిఘాను కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ ఏ.డీ సంజయ్, ల్యాండ్ అండ్ సర్వే ఏ.డీ అశోక్, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

# రోజురోజుకు అధికారులు మితిమీరి పోతున్నారు

- లంచాలతో కుమ్మక్కై అవినీతి అక్రమం సంపాదన
- పంజా విసిరిన ఏసీబీ.. తహసీల్దార్ శ్రవణ్ ఇంట్లో సోదాలు




**కరీంనగర్ మార్చి7. ( జన సంఘర్షణ)**

అవినీతిలో రెండవ స్థానంలో ఉన్న రెవెన్యూ శాఖ లో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా వాణిజ్య శాఖ, ఆర్టీవో శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖ, రిజిస్టర్ కార్యాలయం, పౌర సరఫరాల శాఖ, వ్యవసాయ శాఖ, విద్యాశాఖ అవినీతిలో ముందు వరుసలో ఉన్నాయి. ఈ శాఖలలో పనిచేసే కొంతమంది అధికారులు అవినీతికి చోటు కల్పిస్తూ భారీ ఎత్తున ఆస్తులు పెంచుకుంటున్నారు. ఆదాయంకి మించి ఆస్తులు కూడా పెట్టుకుంటూ చివరికి ఏసీబీకి చిక్కుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు పనుల నిమిత్తం వచ్చే బాధితుల కన్నీళ్లు అధికారులకు ఏసీబీ రూపంలో కనిపిస్తున్నాయి. పాపం చేసినవాడు ఏ రోజైనా ఒకరోజు పాపం కడుక్కోవలసిన పరిస్థితి ఉంటుందని ఏసీబీ దాడుల వల్ల తెలుస్తుంది. తాజాగా కరీంనగర్ లోని గజ్వేల్ తహసీల్దార్ కమటం శ్రవణ్ ఇండ్లలో ఏసీబీ సోదాలు నిర్వహిస్తున్నారు.నగరంలోని మహారాజా బార్ అండ్ రెస్టారెంట్ వెనుక ఉన్న ఇంటితో పాటు ఆర్టీసీ కాలనీలో రెండు చోట్ల ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.దీంతో పాటు శ్రవణ్ కుమార్ తండ్రి ఇంటి వద్ద లక్ష్మీనగర్ లోని సోదరి ఇంట్లో సైతం ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. భారీగా నగదు, బంగారం సీజ్ చేసినట్లు సమాచారం.. సోదాకు వచ్చే ముందు సమాచారం అందుకొన్న తహసీల్దారు శ్రావణ్ హిందూపూర్ కాలనీలోని తన ఇంటినుండి ఒక బ్యాగును కిందకు విసిరేసినట్లు తెలుస్తుంది. బ్యాగులో భారీగా నగదు పట్టుబడినట్లు సమాచారం.

# జూదం ఆడుతున్న పదిమంది అరెస్ట్..

**ఎల్లారెడ్డి: మార్చ్ 07 (జనసంఘర్షణ)**



మండలంలోని కళ్యాణి గ్రామ శివారులో జూదమాడుతున్న పదిమందిని శనివారం అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు. కళ్యాణి గ్రామ శివారులో జూదం ఆడుతున్నారని తమకు సమాచారం వచ్చిందన్నారు. వెంటనే తన బలగాలతో దాడి చేయగా పదిమంది జూదమాడుతూ పట్టుబడ్డరన్నారు. వారి వద్ద నుంచి నుండి రూ. 3,240 నగదు, 8 మొబైల్ ఫోన్లు, 4 మోటార్ సైకిళ్లు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఇలాంటి అక్రమ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు. అక్రమంగా జూదం ఆడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ హెచ్చరించారు.

# మహిళా సాధికారతలో మన దేశం అన్ని రంగాల్లో ముందంజ

- గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్

**హైదరాబాద్ బ్యూరో /మర్చి 7 ( జనసంఘర్షణ )**




అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం జవహర్ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల యాజమాన్యం తరపున గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ని సన్మానించారు. ఈ సందర్భంగా పావని వినయ్ కుమార్ మాట్లాడుతూ చరిత్రలో రాణి రుద్రమ దేవి కత్తి పట్టి చేసిన పోరాటానికి తీసిపోని విధంగా ఈ రోజు భారత దేశ త్రివిధ దళాలలో కూడా మహిళలు దేశ రక్షణ కొరకు ధీటైన పోరాట ప్రతిమ కనబరుస్తున్నారని,దేశ ప్రధాని నరేంద్ర మోడీ మహిళా సాధికారతకు పెద్ద పీట వేశారని, కావున మహిళలు అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటూ మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్ , పాఠశాల ప్రిన్సిపాల్ దేవదాస్, టీచర్లు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాలరీస్ కంపెనీ డైరెక్టర్‌కు వినతి పత్రం సమర్పించిన వికేసిఎం యూనియన్ ప్రతినిధులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ జన మార్చి7 / (జన సంఘర్షణ)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రామవరం సింగరేణి వీకే కోల్ మైన్ సంబంధించిన సమస్యలు వినతి పత్రం లోని సారాంశం. సింగరేణి యాజమాన్యం వారు మల్టీ డిపార్ట్మెంటల్ మీటింగ్ లు పెట్టి ఉద్యోగులు ఎక్సెస్ ఉన్నారని చెప్పడం జరుగుతుంది. ఇటువంటి సమయంలో బొగ్గు తీయడం ప్రవేట్ వారికి అప్పజెప్పకుండా సింగరేణి ఎంప్లాయిస్ తోటే బొగ్గు తీపించగలరని మనవివీకే కోల్ మైన్ లోని బొగ్గును మొత్తం సింగరేణి ఉద్యోగులతోనే తీపించగలరని, వికే కోల్ మైన్ లోని కోల్ ను ప్రవేట్ వారికీ అప్పచెప్పకూడదు. జీకే ఓసి బంద్ అయిన సందర్భంగా డిప్యూటేషన్ పైన ఇతర ప్రాంతాలకు వెళ్లిన వివిధ డెసిగ్నేషన్ల వారి అందరిని మల్లీ వికే సీఎం కోల్ మైన్ కు తీసుకురాగలరు. వీకే కోల్ మైన్ లో సింగరేణి కంపెనీ మిషనరీ తోటే నడిపించాలిపీవీకే5 మైన్ త్వరలోనే బంద్ అవుతుంది అక్కడ కూడా 900మంది ఉద్యోగులు ఉన్నారు. వినతి పత్రం అందించిన వారిలో కాపుకృష్ణ ముఖ్య ప్రధాన కార్యదర్శి తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం, ఎం ఆర్ కే ప్రసాద్ ఏఐటియూసి ఫిట్ సెక్రటరీ, గోపు కుమారస్వామి ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ, కాపు కృష్ణ ఐఎఫ్టియు ఫిట్ సెక్రటరీ, విప్లవ రెడ్డి, కాగితపు విజయ్ కుమార్, హిరలాల్ యూనియన్ల నాయకులు కార్మిక సోదరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన విద్యార్థిని సన్మానించిన కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్..

**బాన్సువాడ: మార్చ్ 07 (జనసంఘర్షణ)**



శనివారం జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో బాన్సువాడ గ్రామానికి చెందిన విద్యార్థి శశిధర్‌ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సన్మానించారు. బాల్ బ్యాడ్మింటన్ క్రీడలో ప్రతిభ కనబరుస్తున్న శశిధర్ రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక పోటీలలో పాల్గొని మంచి ప్రతిభ చాటుకున్నాడన్నారు. ఇప్పటివరకు శశిధర్ 15 సార్లు రాష్ట్ర స్థాయి పోటీలలో, 7 సార్లు జాతీయ స్థాయి పోటీలలో పాల్గొన్నారు. ఇటీవల 14.02.2026 నుండి 19.02.2026 వరకు ఇండోనేషియాలో జరిగిన ఇంటర్నేషనల్ బాల్ బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్‌లో ఇండియా జట్టు తరుపున పాల్గొని బంగారు పతకం సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచాడనీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శశిధర్‌ను అభినందిస్తూ భవిష్యత్తులో ప్రపంచ స్థాయిలో కూడా రాణించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చినందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు లోయపల్లి చిన్న నర్సింగ్ రావు, కార్యదర్శి కృష్ణమూర్తి, నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ కోశాధికారి రాజేశ్వర్ ,జిల్లా యువజన, క్రీడా శాఖ అధికారి రంగ వెంకటేశ్వర్ గౌడ్, శశిధర్ తండ్రి శివ రాజులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే షేకిల్ పుట్టినరోజు సందర్భంగా ఆసుపత్రి రోగులకు పండ్లు పంపిణీ

**బోధన్: మార్చి 07 జన సంఘర్షణ**






బోధన్ మాజీ శాసన సభ్యులు మొహ్మద్ షకీల్ అమీర్ జన్మదినంని పురస్కరించుకొని టిఆర్ఎస్ నాయకులు బోధన్ పట్టణం లోని ఏక చక్రేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చన కార్యక్రమం నిర్వహించారు. బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే షకీల్ నిండు నూరేళ్లు ఆయువు ఆరోగ్యలతో సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా అన్నారు. అనంతరం ఏక చక్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బి ఆర్ ఆస్ నాయకులు పెర్క రామకృష్ణ ,అడ్లూరి నరేష్, బాకోల్ల శివ ,వెంకటేష్ ,అజయ్, అంబశీ శివకుమార్ రజక మీర్జాపురం హరి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# పలు శుభ కార్యక్రమాల్లో పాల్గొన్న చంద్రుగొండ మండలం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / మార్చి 7 / (జన సంఘర్షణ )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొనగల వెంకటరెడ్డి.అశ్వారావుపేట నియోజకవర్గం చంద్రుగొండ మండలం చంద్రుగొండ గ్రామంలో లక్ష్య గార్డెన్స్ పెరుమాళ్ళ కృష్ణారావు కుమారి ఏకైక పుత్రుడు మహేష్ బాబు, రమ్య సుమ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని, వధూవరులనుఆశీర్వదించిన బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి కొనగల వెంకటరెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూపతి రమేష్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఎస్.కె మామ్, మండల యువజన నాయకులు మంద అనిల్, బానోత్ రామోజీ, కుక్కడపురామకృష్ణ, మున్నూరు కాపు మండల మాజీ అధ్యక్షుడు పులి సత్యం కార్యక్రమంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సాధికారతే సమాజ ప్రగతికి బలమైన పునాది


భద్రాద్రి కొత్తగూడెం / మార్చి 7 (జన సంఘర్షణ )



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకుని జిల్లాలోని మహిళలకు కొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలకమైన స్థానం సంపాదించుకున్నారని, కుటుంబ వ్యవస్థను బలపరచడంలోనే కాకుండా దేశ అభివృద్ధి పథంలో మహిళల పాత్ర ఎంతో ముఖ్యమని వారు పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తూ తమ ప్రతిభను నిరూపించుకుంటుండటం గర్వకారణమని అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు విద్య, వైద్యం, రాజకీయాలు, పరిపాలన, క్రీడలు, వ్యాపార రంగాల్లో విశేష విజయాలు సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. కష్టాలను అధిగమిస్తూ మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారని పేర్కొన్నారు. మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలు మాటలకు పరిమితం కాకుండా మరింత ఫలప్రదంగా అమలవ్వాలని, అవి మహిళల ఆర్థిక, సామాజిక స్థితిని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. మహిళలకు సమాన హక్కులు, గౌరవం, భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న అన్యాయాలు, వివక్ష పూర్తిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు సాగి విద్య, ఉద్యోగం, వ్యాపారం వంటి రంగాల్లో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని, తమ లక్ష్యాలను సాధిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. మహిళల సంక్షేమం, సాధికారతకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిస్తూ జిల్లాలోని మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల అభివృద్ధి, గౌరవం, సమానత్వం సాధించడానికి సమాజం మొత్తం కలిసికట్టుగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు.

## కేంద్రీయ విద్యాలయాల్లో కాంట్రాక్ట్ పద్ధతిలో ఉపాధ్యాయుల భర్తీకి ఇంటర్వ్యూలు

బోధన్ : మార్చి 07 జన సంఘర్షణ




కేంద్రియ విద్యాలయాల్లో 2026-27కు గాను పీఎం కేంద్రియ విద్యాలయం నిజామాబాద్, బోధన్ లలో కాంట్రాక్ట్ పద్ధతిన ఉపాధ్యాయులను భర్తీ చేయనున్నారు. పీఎం కేంద్రీయ విద్యాలయం నిజామాబాద్ బోధన్ లలో కాంట్రాక్ట్ పద్ధతిన ఉపాధ్యాయులను భర్తీ చేయనున్నారు. ఈ మేరకు శనివారం విద్యాలయం ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు ప్రకటన విడుదల చేశారు.

**9న వాక్ఇన్ ఇంటర్వ్యూ..**

కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏయే సబ్జెక్టుల్లో..9న వాక్ఇన్ ఇంటర్వ్యూ.. కాంట్రాక్ట్ పద్ధతిన ఆయా విద్యాలయాల్లో ఉపాధ్యాయుల నియామకానికి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈనెల 9న నిజామాబాద్ నగరంలోని పీఎం కేంద్రీయ విద్యాలయంలో ఉదయం 9గంటల నుంచి ఇంటర్వ్యూలు ఉంటాయని ఆయన తెలిపారు. ఏయే సబ్జెక్టుల్లో.. ఆయా విద్యాలయాల్లో ప్రైమరీ టీచర్ (పీఆర్టీ), టీజీటీ (ఇంగ్లిష్, హిందీ, సంస్కృతం, గణితం, సైన్స్, సోషల్ సైన్స్), తెలుగు లాంగ్వేజ్ ఇన్‌స్ట్రక్టర్, కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్, ఏటీఎల్ ఇన్‌స్ట్రక్టర్ వొకేషనల్ ఇన్‌స్ట్రక్టర్, ఎడ్యుకేషనల్ కౌన్సిలర్, స్పెషల్ ఎడ్యుకేటర్ పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. ఈ నియామకాలు పూర్తి పారదర్శకంగా జరుగుతాయని, సీటీఈటీఉత్తీర్ణులకు ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు ఉదయం 9 గంటల నుంచి ఒరిజినల్ విద్యార్హతలు, ఎక్స్పీరియన్స్ సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోతో ఇంటర్వ్యూకు హాజరుకావాలని సూచించారు. పూర్తి వివరాలు పాఠశాల వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

# ట్రాక్టర్ల క్యూ లైన్ చూస్తే జాతర అనుకుంటే పొరపాటే

- అధికారుల నిర్లక్ష్యమే అక్రమ ఇసుక రవాణా కాదు ఇందిరమ్మ ఇళ్ల పేరిట తరలిపోతున్న ఇసుక !
- కామారెడ్డి జిల్లాలో ఆఫ్లైన్లోనే ఇసుక అనుమతులు !
- భారీగా రెవెన్యూ శాఖకు, పోలీస్ శాఖకు, ఆర్టీవో శాఖకు ముడుపుల చెల్లింపులు !




ఉమ్మడి నిజామాబాద్ జిల్లా . మార్చి 7. ( జనసంఘర్షణ )


ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని ముఖ్యంగా కామారెడ్డి జిల్లా బాన్సువాడ, జుక్కల్, బోధన్ నియోజకవర్గ ఇసుక మాఫియా మంజీరా నది, గోదావరి నది బంగారు బాతగా గుడ్డుగా మారింది. ఇప్పటికే ఈ రెండు నదుల నుంచి కోట్లాది రూపాయల విలువ చేస్తే పకృతి సంపద తరలిపోయింది. ఎంత ఇసుక అక్రమ తరలింపులు కొనసాగితే.. అంతా కాసులు రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, ఆర్టీవో శాఖలకు చెందిన కొంతమంది అధికారుల ఆస్తులను పెంచుతున్నాయి. కానీ గంగమ్మ తల్లి గర్భశోకం పెడుతుంది. ఇసుక మాఫియాకు కావాల్సింది ఇసుక, అధికారులకు కావాల్సింది కాసులు. ఇంకేముంది భారీ యంత్రాలతో మంజీరా నదిని కొల్లగొడుతూ కోట్లు దండుకుంటున్నారు. వీరందరూ అధికార పార్టీకి చెందిన అనుచరులు, నేతలు. అయితే ఇది ఇలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు పడక గదుల నిర్మాణాలకు స్వస్తి పలికి, స్థలం ఉంటే ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్ష రూపాయలు అందిస్తామని దీనికి ఇందిరమ్మ ఇల్లు అనే నామకరణం చేశారు. ఒక్కొక్క నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మొదటి విడతగా మంజూరు చేసినట్లు సంబంధిత శాఖ అధికారులు, సంబంధిత శాఖ మంత్రి వెల్లడించారు. రెండవ విడత ఈ ఉగాది పండుగ రోజు నుంచి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రకటించారు సంబంధిత శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. సరే ఇంతవరకు ఓకే. కానీ ఏ నియోజకవర్గంలో ఏ మండలాలకు ఎన్ని ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు? ఇన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి?ఈ వివరాలన్నీ సంబంధిత రెవెన్యూ శాఖ అధికారుల వద్ద, గృహ నిర్మాణ శాఖ అధికారుల వద్ద ఉంటాయి. కానీ వీటి గురించి వివరాలు అడిగితే మా శాఖ వద్ద లేవు, మా శాఖ వద్ద లేవు అని సంబంధిత శాఖ అధికారులు చేతులు ఎత్తివేస్తున్నారు. సరే వివరాలు మీడియాకు ఇవ్వకుండ పర్వాలేదు, ఓ పేదోడు నీడ కల్పించుకుంటున్నా అంటే కుటుంబానికి అధికారులు, మీడియా సహకరించాలి. కానీ ఒక్కొక్క నియోజకవర్గంలో, ఒక్కొక్క మండలంలో, ఒక్కొక్క గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇల్లు కొనసాగుతున్నాయి. ఒక్కొక్క ఇంటికి నిర్మాణం కోసం ప్రభుత్వ లెక్కల ప్రకారం రెండు విడతలుగా 10 ట్రాక్టర్ల ఇసుక అందించవలసి ఉంటుంది. దీనిని గ్రామపంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ముగ్గు పోసి ఆ ఇంటి నిర్మాణం కోసం కావలసిన ఇసుక, మొరం కోసం అనుమతులు ఇస్తారు. దీనిని ఎంపీడీవో ఆమోదించి రవాణా కోసం రెవెన్యూ శాఖకు వివరాలు అందజేస్తారు. తుదిగా నిర్ణయం తీసుకునేది రెవెన్యూ శాఖ. వాస్తవంగా ఏ గ్రామంలో కూడా 10 నుంచి 50 ఇండ్లు లోపలే నిర్మాణాలు కొనసాగుతున్నాయి. కానీ వారానికి రెండు రోజులు బీర్కూర్, బిచ్కుంద, పోతంగల్, కోటగిరి, బోధన్ రెవెన్యూ అధికారులు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం 500 రూపాయలు డీడీలు కడితే ఒక ట్రాక్టర్ ఇసుక ఇందిరమ్మ ఇంటికి తీసుకు వెళ్లడానికి రెవెన్యూ అధికారులు వే బిల్లులు జారీ చేస్తారు. కానీ గమ్మత్తు జరిగేదంతా ఇక్కడే. ఒక్క వే బిల్లుతో సాయంత్రం వరకు ఐదు ట్రాక్టర్లకు పైగా ఇసుక ఇందిరమ్మ ఇంటి పేరుట బయట మార్కెట్లోకి తరలించకపోతున్నారు. ఇది సర్వం ఎరిగిన సత్యం.

దీంట్లో రెవెన్యూ శాఖకు, పోలీస్ శాఖకు, ఆర్టీవో శాఖలకు చేతినిండా సొమ్ము అందుతుంది. ఇంకేముంది పేరు ఇందిరమ్మ తరలించేది బయట మార్కెట్లోకి 3000 నుంచి 4 వేల రూపాయల వరకు బాన్సువాడలో బీర్కూర్, కిష్టాపూర్, చించోలి గ్రామాల నుంచి ఇసుక అమ్మకాలు జరుగుతున్నాయి. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసుకుంటే ఒక గ్రామంలో 20 ఇల్లు నిర్మాణం జరిగితే వాటికి ఒక ఇంటికి రెండు విడతలుగా 10 ట్రాక్టర్లు మాత్రమే ఇసుక ఇవ్వాలని ప్రభుత్వ నిబంధనలు. కానీ ఏ గ్రామంలో కూడా పదికి మించి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు కొనసాగడం లేదు. కానీ ఒక బీర్కూరు మండలం తీసుకుంటే వారానికి రెండు రోజులు చించొల్లి, కిష్టాపూర్, బీర్కూర్ నుంచి ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక తరలించుకోవడానికి రెవెన్యూ శాఖ వే బిల్లులు జారీ చేస్తుంది. కానీ చించోల్లిలో 100 ట్రాక్టర్ల పైగా ఉన్నాయి, రెండు రోజులు ఇసుక తరలింపుకు వీరికి అనుమతులు ఇస్తారు. 100 ట్రాక్టర్లు రోజుకు ట్రాక్టర్ల ఇసుక తరలించకపోతున్నారు, అయితే ఇందిరమ్మ ఇల్లు ఇన్ని నిర్మాణం జరుగుతున్నాయి, ఇంత పెద్ద మొత్తంలో ఇసుక ఎక్కడికి తీసుకెళ్తున్నారు? ఇది రెవెన్యూ అధికారులకు, పోలీస్ శాఖకు తెలియదా? తెలిసి ఈ అక్రమ దందాకు సహకరిస్తున్నారా? అన్నది ప్రశ్నలా మిగిలిపోతుంది. అయితే కిష్టాపూర్ లో 100 ట్రాక్టర్లు ఉన్నాయి వీటి కూడా వారానికి రెండు రోజులు ఇసుక తరలించుకోవడానికి అనుమతులు ఇస్తారు. ఇది కూడా ఇదే బాగోతం. పేరు ఇందిరమ్మ ఇల్లు, అమ్ముకునేదంతా ,బయట మార్కెట్లో అధిక ధరలకు. దీనికి కళ్లెం వేయాల్సిన సంబంధిత శాఖ అధికారులు ముడుపులకు ఆశపడుతున్నారు. దీనివల్ల ఇందిరమ్మ ఇళ్ల పేట ఇసుక అక్రమంగా తరలిపోతుంది. ఒక బీర్కూర్ మండలం కాదు, పొతంగల్, బిచ్కుంద, సాలు రా, బోధన్ మండలాల్లో ఇదే బాగోతం కొనసాగుతుంది. దీనిని దృష్టిలో పెట్టుకొని నిజామాబాద్ కలెక్టర్ ఆల త్రిపాఠి అక్రమ ఇసుక రవాణా కు అడ్డుకట్టు వేయడానికి ఎవరైతే ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకుంటారు ,వారు ఆన్లైన్లో ఇసుక నమోదు చేసుకుని రెవిన్యూ శాఖ ద్వారా వే బిల్లులు తీసుకొని ఇసుక తీసుకువెళ్లాలని నిబంధన తీసుకువచ్చారు. కానీ ఈ నిబంధన కామారెడ్డి జిల్లాలో కొనసాగడం లేదు. అంతా ఆఫ్ లైన్ లోనే అధికారికి ఎవరికి ఇష్టముంటే వారికి వే బిల్లులు రాసి ఇవ్వడమే. ఒక్కసారి ఒక ట్రాక్టర్ 500 రూపాయలు డిడి కడితే అదే డిడి పై రెవెన్యూ శాఖ అధికారులు వే బిల్లులు అందిస్తారు. ఆ ఒక్క వే బిల్లు పైనే ఐదు ట్రిప్పుల ఇసుక దోచుకుపోతున్నారు. వాస్తవానికి ప్రతి ట్రాక్టర్ కు 500 రూపాయలు డిడి కట్టాల్సి ఉంటుంది, ఆ డిడి ని చూసి రెవిన్యూ అధికారులు వే బిల్లులు అందజేస్తారు. ఒక ట్రాక్టర్ ఇంద్రమ్మ ఇంటికి వెళ్ళగానే అక్కడ గాని, ఇక్కడికి వచ్చిన తర్వాత గాని సంబంధిత శాఖ అధికారి ఆ ట్రాక్టర్ వద్ద ఉన్న వే బిల్లును తీసుకొని, మరో ట్రాక్టర్ కు మరో వే బిల్లు ఇవ్వాల్సి ఉంటుంది. ఇది ఎక్కడ కూడా కొనసాగడం లేదు. ఒక ట్రాక్టర్ కు ఇంజన్ కు నెంబర్ ఉంటే, ట్రాలీకి నెంబర్ ఉండదు. ట్రాలీ నెంబర్ వేరే, ఇంజన్ నెంబర్ వేరే. దీంతో ఇసుక బహిరంగంగా ప్రధాన రహదారుల గుండా తరలించుకుని పోతుంటారు. కానీ ఎక్కడ కూడా పోలీస్ శాఖ గాని, ఆర్టీవో శాఖ గాని ఏ ట్రాక్టర్లు ముట్టుకునేది లేదు, ముడుపులు తీసుకోవడమే వారి పని. ఇది కామారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న ఇసుక బాగోతం. దీంట్లో బాగుపడుతుంది కేవలం రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, ఆర్టీవో శాఖ, కొంతమంది దళారులు . ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ఏ గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొనసాగుతుంది అని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఒక్కొక్క ఇంటి నిర్మాణం కోసం రెండు విడతలుగా ఒకసారి ఐదు ట్రాక్టర్లు, మరో విడతగా ఐదు ట్రాక్టర్లు ఇసుక అందించవలసి ఉంటుంది. ఇది ఇలా ఉంటే సందట్లో సడే మియా అనే విధంగా కొంతమంది విలేకరులు తాము ఇంటి నిర్మాణం చేపట్టుకుంటున్నామని తప్పుడు మాటలు చెప్పి, అధికారుల వద్ద నుంచి ఒక నయా పైసా డిడి కట్టకుండా, ఐదు నుంచి 10 ట్రాక్టర్లు ఇసుక దోచుకుపోతున్నారు. వీరికి ఇవ్వకుంటే తమపై ఏదైనా వార్తలు రాస్తారని అధికారులకు భయం. అందుకే ఉదయం లేవగానే ఇసుక కోసం కొంతమంది విలేకరులు రెవెన్యూ కార్యాలయం ముందు కాపలా కాస్తున్నారు. సంబంధిత శాఖ అధికారులకు ఏదో మాయమాటలు చెప్పి వే బిల్లులు పొంది అక్రమంగా ఇసుక తరలించకపోతున్నారు. ఒకవేళ ఇంటి నిర్మాణం చేసుకుంటే డిడి కట్టాల్సింది కదా? అది ఏం లేదు కేవలం తాను ఒక సీనియర్ విలేకరిని అని చెప్పుకుంటూ కొంతమంది ఈ ఇసుక అక్రమాలకు పాల్పడుతున్నారు. ఏదో ఒక రూపంలో కొంతమంది విలేకరులకు రోజు ఎంత కొంత వారి జేబు నిండాల్సిందే. లేకుంటే కొంతమందిని బ్లాక్ మెయిల్ చేస్తుంటారు. ఇప్పటికే కొంతమంది పై పోలీస్ శాఖ నిగా పెట్టింది. ఎవరికైనా బ్లాక్ మెయిల్ చేసినట్లు ఫిర్యాదులు వస్తే ఖచ్చితంగా వారిపై శాఖపరిమైన చర్యలు తీసుకోవడానికి జిల్లా పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉంది. కానీ విలేకరుల జోలికి పోవడం ఎందుకు అన్న రీతిలో కొంతమంది అధికారులు వారు చెప్పిన విధంగా తల ఊపడం, వారికి ఇష్టం వచ్చినట్లు వే బిల్లులు అందిస్తున్నారు. శనివారం బిచ్కుంద మండలం ఖతిగావ్ మంజీరా నది నుంచి ఇందిరమ్మ ఇళ్ల కోసం ఇసుక తరలింపు బిచ్కుంద రెవిన్యూ శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు. సుమారుగా 150 ట్రాక్టర్ల పైగా ఉదయం ఏడు గంటలకు మంజీరా నదిలో నుంచి ఇసుక నింపి వే బిల్లుల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ చిత్రం చూస్తే ఎక్కడైనా జాతరకు ట్రాక్టర్లు వెళ్తున్నాయా? లేక రాజకీయ నాయకుని బహిరంగ సభకు ట్రాక్టర్లు సిద్ధం చేశారా? అన్న విధంగా పచ్చని పంటలో నుంచి చూస్తే కనిపించే దృశ్యం ఇది.

# రోడ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

- తొందరగా పనులు పూర్తి కావడం లేక ప్రయాణికులు యాక్సిడెంట్కు గురవుతున్నారు !
- రుద్రూర్-వర్ని రహదారి పై ప్రయాణిస్తున్నారా తస్మాత్ జాగ్రత్త...!
- నిర్లక్ష్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న సంస్థ...!
- ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ కత్తి గంగారం మృతి...!
- నిజామాబాద్ జిల్లా డి 765 నాలుగు వరసల రహదారి





రుద్రూర్ మార్చి 7. ( జన సంఘర్షణ )

రుద్రూర్-వర్ని రహదారి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో రోడ్డు నిర్మాణ సంస్థ రహదారిపై ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రోడ్డెక్కితే చాలు సురక్షితంగా గమ్యం చేరతామా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. ఏ వైపు నుంచి మృత్యువు వెంబడిస్తుందో తెలియని దుస్థితి. పొంచిఉన్న ప్రమాద ప్రాంతాలు దీనికి తోడు రోడ్డు నిర్మాణ సంస్థ సరైన నిబంధనలు పాటించక నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. రుద్రూర్ మండలం అక్బర్ నగర్ ఫుడ్ సైన్స్ కాలేజ్ ముందు ఫిబ్రవరి 28న రాత్రి సమయంలో రోడ్డు పై పోసిన మొరం కుప్ప పై పడి కత్తి గంగారాం తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ నిజామాబాద్ ప్రవేట్ ఆసుపత్రి లో శుక్రవారం ఉదయం మృతి చెందారు. ఏలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకుండా నడిరోడ్డుపై మొరం కుప్పలు వేయడంతో అదే రోజు సుమారు 8 మంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదానికి గురయ్యారు. స్వల్ప గాయాలతో కొంతమంది త్రుటిలో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ 5రోజులు మృత్యువుతో పోరాడిన కత్తి గంగారాం శుక్రవారం ఉదయం తుది శ్వాస విడిచారు. ప్రభుత్వం ప్రజా సౌకర్యార్థం రోడ్డు నిర్మాణాలు చేపడుతుంటే నిర్మాణ సంస్థ సరైన నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతుంది ఎన్నో నిండు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. కొంతమంది ప్రమాదాల బారిన పడి జీవితాలు హస్తవ్యస్తం అవుతున్నాయి. ఇంత జరుగుతున్న నిర్మాణ సంస్థ ఉలుకు పలుకు లేకుండా వ్యవహరిస్తోంది. నిర్లక్ష్యంగా రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్న నిర్మాణ సంస్థపై సంబంధిత శాఖ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదే రోజు రాత్రి ఘటన స్థలంలో అక్బర్ నగర్ గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. మృతి చెందిన కత్తి గంగారం కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# అధికారుల నిర్లక్ష్యమే పక్కదారి పడుతున్న సీఎం ఆర్ బియ్యం

- ప్రభుత్వ గోదాం లోకి సిఎంఆర్ బియ్యం పంపించకుండానే పంపించినట్లు రికార్డులు
- మండల కోఆర్డినేటర్ ప్రదీప్ కుమార్ రైస్ మిల్లర్లతో కుమ్మక్కు
- జిల్లా మేనేజర్ లాగిన్ దుర్వినియోగం
- 667 మెట్రిక్ టన్నుల బియ్యం గోల్మాల్
- ఔట్సోర్సింగ్ ఉద్యోగి పై కేసు నమోదు
- మూడు రైస్ మిల్లులపై కేసు నమోదు చేసిన సివిల్ సప్లై అధికారులు

కామారెడ్డి జిల్లా మార్చ్ 7( జన సంఘర్షణ )

తీగ తాగుతే డొంక కదిలినట్లు సివిల్ సప్లై శాఖలో పనిచేసే కొంతమంది అధికారులు రైస్ మిల్లర్ నుంచి సిఎంఆర్‌బిఎం ప్రభుత్వ గోదాంలోకి రాకుండానే వచ్చినట్లు లాగిన్ దుర్వినియోగం చేసి భారీ అక్రమాలకు పాల్పడ్డారు. సీఎంఆర్బిఎ ఇవ్వడంలో కొంతమంది రైస్మిల్లర్లు ధాన్యమును పక్కదారి పట్టించి కోట్లు గడించారని దీంట్లో రైస్ మిల్లర్ల తో పాటు, సివిల్ సప్లై శాఖలో పనిచేస్తున్న కొంతమంది అధికారుల హస్తం ఉన్నట్లు సోషల్ మీడియా లో ప్రసారమైన కథనాలకు ఎట్టకేలకు అధికారులు స్పందించారు. కామారెడ్డి జిల్లాలో మూడు రైస్ మిల్లు ల్లో నిల్వచేసిన సిఎంఆర్ బియ్యం ప్రభుత్వ గోదాంలోకి పంపించకుండానే 66 మెట్రిక్ టన్నుల బియ్యం మాయమైనట్లు అధికారుల విచారణలో తేలింది. దీనికి సివిల్ సప్లై శాఖలో మండల కోఆర్డినేటర్ పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగి ప్రదీప్ కుమార్, ఉన్నత అధికారుల లాగిన్ ఓపెన్ చేసి బియ్యం పంపించినట్లు అధికారుల విచారణలో తేలింది. కామారెడ్డిజిల్లాలో జరుగుతున్న కేఎంఎస్ కార్యకలాపాల సందర్భంగా ఖరీఫ్ 2024-25, రబీ 2024-25 సీజన్లకు సంబంధించిన సిఎంఆర్ బియ్యం స్టాక్స్ చేయుటలోభాగంగా జిల్లాలోని 6 గోదాములలో భౌతికంగా స్వీకరించినబియ్యంపరిమాణం ఓ పి ఎం ఎస్ లో నమోదైన పరిమాణం. మధ్యవ్యత్యాసాలాపై దీనిపై పరిశీలన జరిపినప్పుడు, 667 మెట్రక్టన్నుల బియ్యానికి సంబంధించిన 23 ఎస్కిలు గోదాములలో వాస్తవంగా, బియ్యం స్వీకరించకుండానే తగిన అనుమతిలేకుండానే ఓపిఎంఎస్ పంపించినట్లుప్రాథమికవిచారణలో వెల్లడైంది. ఎస్. ప్రదీప్కుమార్, మండలలెవల్కోఆర్డినేటర్ (ఔట్సోర్సింగ్), కార్యాలయం, జిల్లామేనేజర్ కు సంబంధించిన అధికారికంగా లాగిన్ను దుర్వినియోగం చేసి, కామారెడ్డి ఎస్డబ్ల్యుసి మేనేజర్లు, టెక్నికల్ అసిస్టెంట్వేర్లతో అనధికారిక లాగిన్ అనుసృష్టించినట్లు తేలింది..అనంతరం ఆలాగిన్లను ఉపయోగించి గోదాములలో బియ్యం స్వీకరించినట్లుగా చూపిస్తూ 23 కు ఓపిఎమ్ఎస్‌లో నమోదు చేసినట్లు గుర్తించబడింది. ఎమ్/ఎస్ , న్యాచురల్ ఆగ్రో ఇండస్ట్రీస్ మే నూర్, మద్నూర్ మండలం, కామారెడ్డి జిల్లా. ఎం/ఎస్. బిల్లా బిన్నీ మోడరన రైస్ మిల్ మద్దెల చెరువు.



పిట్లం మండలం, కామారెడ్డి జిల్లా. ఎం/ఎస్, ఏఎన్ఎస్ రైస్ మిల్ ఏంబుర. మండలం దోంగ్లి, కామారెడ్డి జిల్లా. ప్రక్రియలు ఈవ్యత్యాసాలువెంటనే గుర్తించబడినవి. అనంతరంసంబంధిత 23 ఎస్కి లనుమిల్లర్ల అకౌంట్ లకు తిరిగి రికవరీ కమిషనర్ అభ్యర్థించగా, అవిమిల్లర్లఅకౌంట్ లకు తిరిగి మార్చబడినవి. పైఎటువంటి ఆర్థికభారం పడలేదు. ఎటువంటి చెల్లింపులు జరగలేదన్నట్లు విచారణలో తేలింది.. అందువల్ల ఈ లావాదేవీలకు సంబంధించి కార్పొరేషన్ ఈ మోసపూరిత చర్యలకు పాల్పడిన ఎస్. ప్రదీప్ కుమార్ పై, దేవునిపలి పోలీస్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది . దీంతోపాటు మూడు రైస్ మిల్లులపై కేసులు నమోదయ్యాయి.

## అభిషేక పుష్పం



సృష్టికిపురుడోసిన స్త్రీమూర్తి
మనగలదా ఈజగతి నినుమరిచిన క్షణాన
మానవుడికి మాత్రుత్వం
సహచరుడికి సర్వస్వం
పుడమిలో ప్రతిపురుడుకి
అర్థబారం నీదేగా..
అణువునుండి అంతంవరకూ
అలుపెరుగని ప్రయాణంలో
అణచివేత లెన్నైనా..
సహనత్వపు త్యాగం నీది
ఆడో....మొగో...
జాత్యాభివృద్ధికి
క్షేత్రం నీ గర్భగుడేకదా..
అసమాన్యపు నీ ధీరతకు
అమూల్యమైన నీకీర్తి కీ..
మహిళాదినోత్సవమో...
అభిషేక పుష్పం.??
(మహిళాదినోత్సవ శుభాకాంక్షలతో..)

**-కొండూరి.కోటిబాబు, హైకోర్టు అడ్వకేట్ ఎస్ పిటియు హైదరాబాద్.**

## ఇళ్లు కోల్పోయిన పేదలకు భారీ ఊరట లభించింది

**-గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్....**

హైదరాబాద్ సిటీ బ్యూరో/ మార్చ్ 7( జనసంఘర్షణ )




స్వామి వివేకానంద నగర్ బస్తీ వాసుల ఇళ్లు కోల్పోయిన 2 సంవత్సరాల తరువాత డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాలు అందించడం బాధితుల పక్షాన భారీ ఊరట లభించింది అన్నారు గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ వారి ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధుల సమక్షంలో పేదలకు ఇళ్ళ పట్టాలు అందజేయడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా బస్తీ వాసులు సంతోషం వ్యక్తం చేస్తూ...తమ 2 సంవత్సరాల పొట్టనికి మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ ,అండగా నిలిచి,అలుపెరుగని కృషితో తమకు న్యాయం జరగాలనే సంకల్పం రాజ్యసభ ఎం.పీ డా. కె.లక్ష్మణ్ సహకారంతో గల్లి నుండి ఢిల్లీ వరకు కొనసాగి జాతీయ ఎస్సీ కమిషన్ చొరవ తీసుకొని ఎట్టకేలకు తమకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పట్టాలు అందించడం పట్ల బస్తీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. పట్టాల పంపిణీ కార్యక్రమం లో పార్టీలకు అతీతంగా రాజ్య సభ ఎం.పీ డా. కె .లక్ష్మణ్ ,జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ , ఎం.పీ అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్యే ముఠా గోపాల్, గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్‌ల చేతుల మీదుగా బాధితులకు పట్టాలు అందచేసారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, కాంగ్రెస్ నేత గుర్రం శంకర్ బిజెపి, కాంగ్రెస్, బి ఆర్ ఎస్ ల డివిజన్ అధ్యక్షులు వి.నవీన్ కుమార్, అభిషేక్ కెనడి,రాకేష్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్,సాయి గౌడ్, ఆనంద్ రావు,జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో ఆర్.సి. రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో యూపీఎస్సీ 2025 ర్యాంకర్ల సక్సెస్ మీట్ సత్కార కార్యక్రమం

- టాప్ 100లో 11 ర్యాంకులు సహా 60కు పైగా సెలెక్షన్లు సాధించినందుకు అభ్యర్థులకు అభినందనలు తెలిపిన వ్యవస్థాపకులు ఆర్.సి. రెడ్డి.....

హైదరాబాద్ సిటీబ్యూరో /మార్చ్ 7( జనసంఘర్షణ )

దేశంలో సివిల్ సర్వీసెస్ కోచింగ్‌లో ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఆర్.సి. రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష-2025లో విజయం సాధించిన అభ్యర్థుల కోసం మార్చి 7న హైదరాబాద్‌లోని అశోక్ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్ వద్ద ఉన్న సంస్థ ప్రాంగణంలో సక్సెస్ మీట్ మరియు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవంతమైన అభ్యర్థులు ఎస్. వర్షిత్ రెడ్డి (ఆల్ ఇండియా ర్యాంక్ 279), కుమ్మరి శ్రావణ్ కుమార్ (ఆల్ ఇండియా ర్యాంక్ 768) పాల్గొని సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులతో తమ అనుభవాలు, చదువు విధానాలు, ప్రిపరేషన్ వ్యూహాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు, డైరెక్టర్ ఆర్.సి. రెడ్డి, అసిస్టెంట్ డైరెక్టర్ బి. సంగమిత్ర, అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు. దేశంలో సివిల్ సర్వీసెస్ పరీక్షలకు శిక్షణ అందిస్తున్న ప్రముఖ సంస్థలలో ఒకటైన ఆర్.సి. రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్ యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష-2025లో మరోసారి విశిష్ట విజయాన్ని సాధించింది. ఈసారి హైదరాబాద్ నుండి అత్యధిక సంఖ్యలో అభ్యర్థులను సివిల్ సర్వీసెస్‌లో ఎంపిక చేయించి తన ప్రతిభను మరోసారి చాటుకుంది. ఈ సంవత్సరం సంస్థ నుంచి 60కు పైగా అభ్యర్థులు ఎంపిక కావడంతో పాటు టాప్ 100లో 11 ర్యాంకులు సాధించడం విశేషం. ఇది సంస్థ గత అనేక సంవత్సరాలుగా కొనసాగిస్తున్న విజయానికి మరో మైలురాయిగా నిలిచింది. గత కొన్ని దశాబ్దాలుగా ఈ సంస్థ ద్వారా 1,100కు పైగా అభ్యర్థులు ఆల్ ఇండియా సర్వీసెస్, వివిధ కేంద్ర సర్వీసెస్‌లో ఎంపిక కావడం ద్వారా సివిల్ సర్వీసెస్ కోచింగ్‌లో అత్యంత విశ్వసనీయ




సంస్థలలో ఒకటిగా నిలిచింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆర్.సి. రెడ్డి, వ్యవస్థాపకులు, డైరెక్టర్, 'మా విద్యార్థుల నిరంతర విజయాలు వారి కృషి, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల ఉన్న అంకితభావానికి ప్రతిబింబం. దేశానికి సేవ చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న యువతకు సరైన కోచింగ్, మార్గదర్శకత్వం, పరీక్షలకు అనుగుణమైన శిక్షణ అందించడంలో మా సంస్థ ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది" అని తెలిపారు.అసిస్టెంట్ డైరెక్టర్ బి. సంగమిత్ర మాట్లాడుతూ..“మా ర్యాంకర్ల విజయాలు ప్రతి సంవత్సరం వేలాది సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు ప్రేరణగా నిలుస్తున్నాయి. వారి ప్రయాణం పట్టుదల, కృషి మరియు మా అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని ప్రతిబింబిస్తుంది. వారి విజయంపై మేము గర్విస్తున్నాము. భవిష్యత్‌లో కూడా వారు ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరుకుంటున్నాము" అని అన్నారు. సంస్థ నిర్వహణ యూపీఎస్సీ పరీక్షలో విజయం సాధించిన అందరికీ అభినందనలు తెలియజేస్తూ, రాబోయే సంవత్సరాల్లో సివిల్ సర్వీసెస్‌కు సిద్ధమవుతున్న అభ్యర్థులకు తమ శుభాకాంక్షలు తెలిపింది.

ఈ సందర్భంగా ఎస్. వర్షిత్ రెడ్డి (ఏఐఆర్ 279) మాట్లాడుతూ..“ఆర్.సి. రెడ్డి ఐఏఎస్ స్టడీ సర్కిల్‌లో అందించిన మార్గదర్శకత్వం, ప్రణాళికాబద్ధమైన ప్రిపరేషన్, నిరంతర సహకారం నా విజయానికి ముఖ్య కారణం. ఈ సంస్థ నాకు సరైన వాతావరణం, ప్రోత్సాహాన్ని అందించింది” అని తెలిపారు. కుమ్మరి శ్రావణ్ కుమార్ (ఏఐఆర్ 768) మాట్లాడుతూ,“మా ఫ్యాకల్టీ అందించిన మెంటార్‌షిప్, ప్రోత్సాహం వల్ల ప్రిపరేషన్ సమయంలో నాలో నమ్మకం పెరిగింది. స్టడీ మెటీరియల్, టెస్ట్ సిరీస్, వ్యక్తిగత మార్గదర్శకత్వం ఈ విజయాన్ని సాధించడంలో నాకు ఎంతో సహాయపడింది” అని చెప్పారు. ఈ సత్కార కార్యక్రమం సివిల్ సర్వీసెస్ అభ్యర్థులందరికీ భవిష్యత్తులో విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ ముగిసింది. దేశానికి సేవ చేసే భవిష్యత్ పరిపాలకులను తీర్చిదిద్దడంలో తమ కట్టుబాటును సంస్థ మరోసారి పునరుద్ఘాటించింది.యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్ష-2025లో సంస్థ విద్యార్థులు అనేక ప్రతిష్టాత్మక ర్యాంకులను కూడా సాధించారు. వీరిలో ఉజ్వల్ ప్రియాంక్ (ఏఐఆర్ 10), శుభమ్ సింగ్ (ఏఐఆర్ 21), జీను శ్రీ జశ్వంత్ చంద్ర (ఏఐఆర్ 23), వైభవి అగర్వాల్ (ఏఐఆర్ 35), దీపాంశు జిందాల్ (ఏఐఆర్ 38), దీక్షా చౌరాసియా (ఏఐఆర్ 44), అనికేత్ రంజన్( ఏఐఆర్ 48), గుడెల్లి సృజనా (ఏఐఆర్ 55), సమీక్షా ద్వివేది (ఏఐఆర్ 56), ఆకాశ్ ఓం త్రివేది (ఏఐఆర్ 73), సున్వర్దీప్ సింగ్ మసౌన్ (ఏఐఆర్ 76) టాప్ 100లో స్థానం సంపాదించారు. అదనంగా సంస్థ విద్యార్థులు ఏఐఆర్ 123, 125, 130, 139, 146, 150, 170, 172, 188, 203, 259, 279, 323, 341, 342, 358, 362, 382, 393, 399, 400, 426, 432, 468, 474, 491, 512, 520, 541, 557, 566, 633, 636, 640, 664, 674, 676, 710, 720, 741, 754, 759, 768, 870, 900, 908, 909 మరియు 939 వంటి ర్యాంకులను కూడా సాధించారు.

## మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలి

**- ఇబ్బందుల్లో ఉన్న మహిళల కోసం స్టాండ్ విత్ హర్ అనే నినాదం తీసుకొని వారికి అండగా నిలబడాలి.**

**- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**

హైదరాబాద్ మార్చి 07, (జన సంఘర్షణ):



తెలంగాణ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న మహిళల భద్రత లక్ష్యంగా ఆమె కోసం నిలబడండి ( స్టాండ్ విత్ హర్ ) అనే విన్నూత కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు కూకట్ పల్లి జేఎన్టీయూ క్యాంపస్‌కి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సాంకేతికత పెరిగిన తర్వాత సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు పెరిగాయని, ఈ సందర్భంలో చట్టాల బలోపేతం, రక్షణ చర్యలతో పాటు మనల్ని మనం మనుషులుగా సంస్కరించుకుని బాధ్యతతో మెలగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మహిళల భద్రతను సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు భావించాలని అన్నారు. ప్రతి మహిళను మన ఇంటి ఆడబిడ్డగా భావించి, గౌరవించాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడంతో మన బాధ్యత తీరిపోలేదు. మహిళల ప్రాధాన్యతను గుర్తించి, బాధ్యతలను అప్పగించడంలో ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు మహిళల పేరుతోనే అందిస్తున్నమని, రేషన్ కార్డుల నుంచి ఇందిరమ్మ ఇళ్ల వరకు మహిళల పేరుతో అందిస్తున్నాం అన్నారు. సోలార్ విద్యుత్ నుంచి ఆర్టీసీ అద్దె బస్సుల వరకు మహిళలను వ్యాపారవేత్తలుగా ప్రోత్సహిస్తున్నాం అన్నారు. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ లక్ష్య సాధనలో మహిళల ముందడుగే కీలకం. మహిళలు ఆర్థిక ప్రగతి సాధించడంతోనే తెలంగాణ రాష్ట్రం 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చెందుతుంది. మహిళలకు సంపూర్ణ భద్రత కల్పించడంతోనే ఇవన్నీ నెరవేరుతాయి అన్నారు.

# వేసవిలోనూ నిరంతరాయ విద్యుత్

- బాలానగర్‌లో టీజీఎస్‌పీడీసీఎల్ ముందస్తు చర్యలు

హైదరాబాద్ మార్చి 07,(జన సంఘర్షణ):

భానుడి భగభగలు మొదలవ్వకముందే నగరంలో విద్యుత్ కష్టాలు తీర్చేందుకు టీజీఎస్‌పీడీసీఎల్ నడుం బిగించింది. వేసవిలో పెరిగే విద్యుత్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, లో-వోల్టేజ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా మౌలిక సదుపాయాల మెరుగుదలపై దృష్టి సారించింది. బాలానగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయాలకు చెక్ పెట్టేందుకు ఐడీపీఎల్ ఏఈ (ఆపరేషన్స్) మహ్మద్ అక్బర్ నేతృత్వంలోని బృందం ఇటీవల విస్తృత గ్రౌండ్ సర్వే నిర్వహించింది. లోడ్ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ సాంకేతిక మార్పులు చేపట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు సాగాయి. వేసవిలో ఏసీలు, కూలర్ల వినియోగం పెరగడం వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై భారం పడి ఫ్యూజులు పోవడం, వైర్లు తెగిపోవడం వంటి సమస్యలు ఎదురవుతుంటాయి. వీటిని నివారించడానికి విద్యుత్ శాఖ 'లోడ్ బైఫురకేషన్' వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా ఒకే ఫీడర్‌పై ఉన్న అదనపు భారాన్ని తగ్గించడం, పాత వైరింగ్ స్థానంలో అత్యాధునిక 'బంచ్ కేబుల్స్' ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఈ అక్బర్ మాట్లాడుతూ, “వేసవిలో వచ్చే ఈదురు గాలులు, అధిక వేడి వల్ల షార్ట్ సర్క్యూట్లు జరగకుండా ఈ కొత్త కేబులింగ్ వ్యవస్థ రక్షణగా ఉంటుంది. ప్రతి ఇంటికి నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్తును అందించడమే మా ప్రాధాన్యత,” అని అక్బర్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ వ్యాప్తంగా జరుగుతున్న ఈ ఆధునీకరణ పనుల పట్ల స్థానిక నివాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వోల్టేజ్ హెచ్చుతగ్గులు తగ్గి, విలువైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలు పాడవకుండా ఉంటాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



# సర్దార్ పటేల్ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర

**- టీపీసీసీ ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్.**

హైదరాబాద్ మార్చి 07,(జన సంఘర్షణ):

ప్రజాసేవలో ముందున్నవారికి ప్రజాభిమానం చూరగొన్న వారికే రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో టికెట్ కేటాయించడం జరుగుతుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో భాగంగా ఆయన శనివారం వసంత నగర్ డివిజన్ పరిధిలోని సర్దార్ పటేల్ నగర్ లో స్థానిక నాయకులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. స్థానిక ప్రజలు తమతో ప్రస్తావించిన సమస్యలపై వెంటనే స్పందిస్తూ పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచించారు. పార్టీ నాయకుడు సాయిబాబా చౌదరి ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని ఇందుకోసం రూ కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు హైడ్రా ఏర్పాటు కొందరికి కంటగింపుగా మారిందని కానీ హైడ్రా వల్ల రూ కోట్ల రూపాయల విలువైన నీటి వనరులు పార్కులు కుంటలు చెరువులు రక్షింపబడ్డాయన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాజీ ముఖ్య మంత్రులు ఎన్టీ రామారావు, రాజశేఖర్ రెడ్డి స్ఫూర్తితో రేవంత్ రెడ్డి



తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారన్నారు. సోమవారం కూకట్పల్లిలోని నల్లచెరువును సీఎం చేతుల మీదుగా ప్రారంభిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్,డివిజన్ అధ్యక్షులు ,బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు,యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు,ఎస్ సి సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు ,సేవ్ దళ్ నాయకులు,కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జేఎన్టియుహెచ్ లో స్టాండ్ విత్ హర్ కార్యక్రమం

**- ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

**- స్వాగతం పలికిన టీపీసీసీ ఉపాధ్యక్షులు బండి రమేష్.**

హైదరాబాద్ మార్చి 07,(జన సంఘర్షణ):



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జేఎన్టీయూలో శనివారం రోజు జరిగిన స్టాండ్ విత్ హర్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీపిసిసి ఉపాధ్యక్షుడు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ స్థానిక నాయకులతో కలిసి స్వాగతం పలికారు. సీఎంకి పూల మొక్కను ఇచ్చి కార్యక్రమానికి తీసుకుని వెళ్లారు. ఈ సమయంలోనే సోమవారం రోజు రేవంత్ ప్రారంభించనున్న నల్లచెరువు పార్కు విషయమై ఇరువురు నేతలు చర్చించుకున్నారు.

# బయ్యారం సీఐ, ఎస్ఐలను మర్యాదపూర్వకంగా కలిసిన భారత యాదవ్ సమితి నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం.ఇల్లెందు ప్రతినిధి:( జన సంఘర్షణ)

మహబూబాబాద్ జిల్లా బయ్యారం పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ యాదవ్, బయ్యారం ఉప ఇన్స్పెక్టర్ తిరుపతి లని భారత యాదవ్ సమితి మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు దాసరి నాని యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భారత యాదవ్ సమితి నాయకులు పోలీస్ అధికారులను శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభినందనలు తెలిపారు. ప్రాంతంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు నిరంతరం కృషి చేస్తూ ప్రజలకు భరోసా కల్పిస్తున్నారని వారు ప్రశంసించారు. సమాజంలో శాంతి, సౌహార్ద వాతావరణం నెలకొల్పడంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. అలాగే భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు పోలీసులు ఇదే విధంగా సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు కూడా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు కలిసి పనిచేస్తే ప్రాంతంలో శాంతి భద్రతలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో భారత యాదవ్ సమితి సభ్యులు, స్థానిక నాయకులు, యువకులు పాల్గొన్నారు.





# భగీరథపల్లి గ్రామాన్ని సందర్శించిన అధికారులు..

బిక్కనూర్. మార్చ్ 07 (జనసంఘర్షణ)



బిక్కనూరు: భగీరథపల్లి పాఠశాల మధ్యాహ్న భోజనంలో పురుగులు వచ్చాయని దినపత్రికల్లో వచ్చిన వార్త కథనంపై మండల విద్యాధికారి, మండల తాసిల్దార్, ఆర్డీవో శనివారం పాఠశాలను సందర్శించి విచారణ నిర్వహించి, విచారణ నివేదికను కలెక్టర్లకు సమర్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డిఓ, మండల విద్యాధికారి రాజ్ గంగారెడ్డి, తహసిల్దార్ సునీత దేవి, ప్రధాన ఉపాధ్యాయులకు ఉపాధ్యాయులకు, ఏజెన్సీ వాళ్లకు ఇండియన్ నియమ నిబంధనలకు లోబడి సూచి, శుభ్రమైన, ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, ఎటువంటి అలసత్వాన్ని ప్రదర్శించిన, సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులపై మరియు ఏజెన్సీ నిర్వాహకులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు అందరూ పాఠశాల ఆవరణంలో, వంటగదిలో మెనూ విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు.

# గుంపెల్లగూడెంలో పేరుకుపోయిన చెత్తను శుభ్రం చేయిస్తున్న సర్పంచ్ కృష్ణవేణి

ఖమ్మం సింగరేణి ప్రతినిధి ( జన సంఘర్షణ)




గుంపెల్లగూడెం గ్రామంలో చాలా రోజులుగా పేరుకుపోయిన చెత్తను గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శుభ్రం చేయించే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ చెత్తను ట్రాక్టర్ల ద్వారా తరలించి పరిసరాలను శుభ్రపరచిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో చెత్త పేరుకుపోయే ప్రాంతాలను గుర్తించి వెంటనే శుభ్రం చేయాలని సిబ్బందికి సూచించారు. గ్రామం పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ కృష్ణవేణి తెలిపారు. గ్రామస్తులు కూడా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త బుట్టల్లో వేయాలని, గ్రామాన్ని స్వచ్ఛంగా ఉంచడంలో అందరూ సహకరించాలని ఆమె కోరారు.

# అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలి

చౌడేపల్లి మార్చి 07 ( జన సంఘర్షణ)



గ్రామీణ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలపై పరిష్కరించాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల పరిపాలన భవనంలో ఎంపీడీవో తహసిల్దార్ కార్యాలయాల నందు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలం కావడంతో గ్రామీణ ప్రాంతాలందు ముఖ్యంగా తాగునీటి సమస్య లేకుండా చూడాలన్నారు .అంతేకాకుండా పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి అధికారి సమస్యల గురించి ఎప్పటికప్పుడు తెలుసుకొని ఉన్నతాధికారులకు నివేదిక ఇవ్వాలని ఆ స్థాయిలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఉపాధి హామీ పనులపై మండల స్థాయిలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కూలీలు వలసలు వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పంచాయతీల వారీగా సమీక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ పార్వతి ఎంపీడీవో లీలా మాధవి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆవుల రామచంద్రయ్య, పూల చంద్రమౌళి, ముని వెంకటప్ప, మనీ, కళ్యాణ్ ,విజయభాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పాలనా ప్రగతి ప్రణాళికలో భాగంగా పారిశుద్ధ్య పనులు

ఖమ్మం సింగరేణి ప్రతినిధి (జన సంఘర్షణ)

ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పొలం పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి, పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని పొలం పల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్, ఖమ్మం జిల్లా దిశ కమిటీ సభ్యురాలు హేమలత బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి అనిల్, ఉప సర్పంచ్ గుగులోత్ సర్వన్ నాయక్ పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రగతి ప్రణాళికను గ్రామ స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని వారు సూచించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు ప్రజలు అధికంగా తిరిగే ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. చెత్తను తొలగించడం, కాలువలను శుభ్రపరచడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే పనులు నిర్వహించారు.గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించాలని అధికారులు కోరారు. ప్రజా పాలనా-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, గ్రామాన్ని మరింత పరిశుభ్రంగా మరియు అభివృద్ధి చెందిన గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ హేమలత బాలాజీ తెలిపారు.







# బీర్కూర్ మండల మాజీ ఎంపీపీ తిలకేశ్వరి రఘుని పరామర్శించిన మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి

బీర్కూర్; మార్చ్ 07 (జనసంఘర్షణ)

బీర్కూర్ మండల మాజీ ఎంపీపీ తిలకేశ్వరి రఘు కుమారుడు తిలకేశ్వరి రమాకాంత్ ఇటీవల స్వర్గస్తులైనారు. నేడు బీర్కూర్ లోని వారి ఇంటికి వెళ్లి తిలకేశ్వరి రమాకాంత్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పోచారం భాస్కర్ రెడ్డి వెంట బీర్కూర్ ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.



జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
ఆదివారం
08 మార్చి 2026

# అపోలో మైక్రో సిస్టమ్స్ లో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు



ప్రజా వారధి జన సంఘర్షణ :
భారత రక్షణ శాఖ డిఫెన్స్ రంగా లలో దూసుకుపోతున్న ప్రముఖ సంస్థ అయినటువంటి అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ హైదరా బాద్,మల్లాపూర్ మహిళా దినోత్స వం సందర్భంగా ఘనంగా ఉత్సవా లు జరిపారు.మల్లాపూర్ లో ఉన్న యూనిట్ 1 లో మహిళా సాధికా రత కోసం మహిళల లకి సమాన అవకాశాలు అందించి ప్రోతహిస్తే వారు రాణించని రంగం అంటూ ఏది లేదని మహిళలు అంటే కేవలం వంట ఇంటికే పరిమితం కాదని మరోసారి నిరూపించారు.డిఫెన్స్ ఆర్గనైజషన్ లో పురుషులతో సమానంగా పోటీ పడుతూ దేశాన్ని రక్షించే ఆర్మీ వంటి మొదలైన సంస్థల కి పరికరాలు తయారు చేసి అందించి ఇప్పటికే ఎన్నో యుద్ధ విమానాలలో విజయం సాధించాయి అని అలాంటి ఆర్గనైజేషన్ లో పని చేయడం చాలా గర్వకారణం అని తెలిపారు.ఇంకా ముమ్మందు శక్తి సామర్థ్యాలు అందిస్తే మరింత ధైర్య సహసం పట్టుదలతో సంస్థ అభివృద్ధి కోసం పాటుపడతామణి తెలిపారుఈ సందర్భంగా ఆట పాటలు స్ఫూర్తి నిచ్చే, కార్యక్రమాలు నిర్వహించారు,ఈ కార్యక్రమం లో హెచ్ ఆర్ ఇందుప్రియ,జ్యోస్నా, మరియు కవిత, పద్మశ్రీ , మరియా,సాయి పల్లవి తోటి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

**అన్నపరెడ్డిపల్లి మండల శివాలయ చైర్మన్ మల్లెల నరసింహారావు**



**అన్నపురెడ్డిపల్లి జన సంఘర్షణ**
అన్నపురెడ్డిపల్లి శివాలయ చైర్మన్ మండల పరిధిలోని మహిళా మణులందరికీ నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మహిళల గురించి మాట్లాడుతూ ఆమె తల్లి గా లాలిస్తుంది. సోదరిగా తోడుంటుంది. భార్యగా మన బాగోగులు చూస్తుంది. నిరంతరం శ్రమిస్తూ, విశ్రమించని యంత్రంలా పని చేస్తుంది. కుటుంబ భారాన్ని మోస్తూ సర్వం త్యాగం చేస్తుంది. మన పుట్టుకకు ఆధారం మహిళ మనకు ఆధారంగా ఉండే నేల మనకు ఆహ్లాదం కలిగించే ప్రకృతి మనకు,చదువును, సంపదన కలిగించే దేవత మనం రోజూ మాట్లాడే భాష కూడా మహిళగా తలుస్తాం.చివరికి మనం మరణిస్తే మన అస్థికలను కలుపుకొనే గంగా తీర్థం కూడా మహిళ క్రీడలలో దేశానికి పతకాలు అందిస్తూ, రాజకీయాల్లో విశేషంగా రాణిస్తూ, అంతరిక్షం లోకి అడుగులు పెడుతూ,ఎత్తైన శిఖరాలను సులభంగా అధిరోహిస్తూ, అన్ని ఉద్యోగాల్లో ముందుకు దూసుకుపోతూ ఆడది అంటే అబల కాదు అని నిరూపిస్తున్నారు.కనులు తెరిచిన క్షణం నుంచి బంధం కోసం బాధ్యత కోసం కుటుంబం కోసం నిత్యం శ్రమించే మహిళకు వందనం. మహిళ చేసే పనిని కొలవడానికి గడియారం సరిపోదు.వారు చూపే ప్రేమ ను కొలవడానికి ఏ కొలత బద్ద పనికి రాదు.చివరగా పురాణాలలో కూడా దేవుడు తన దేహం లో అర్ధ భాగం, మరొకరు హృదయం లో చోటు ఇచ్చారు.మనం అలా చేయలేక పొయినా మహిళలను గౌరవిద్దాం. వరకట్న వేధింపులు లేని, భ్రూణ హత్యలు లేని, అత్యాచారం, మానభంగాలు లేని మంచి సమాజాన్ని మహిళలకు కానుకగా ఇద్దాం అని వారు సూచించారు.

## శ్రీశ్రీశ్రీ భూలక్ష్మి దేవి వార్షికోత్సవంలో పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి

**ఉప్పల్ జన సంఘర్షణ :**



ఉప్పల్ డివిజన్ పరిధిలోని న్యూ భరత్ నగర్ లో గల శ్రీ శ్రీ శ్రీ భూలక్ష్మీ దేవి వార్షికోత్సవంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ భూలక్ష్మీ కటాక్షం అందరి మీద వుండాలిఅని ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని రజిత పరమేశ్వర్ రెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో న్యూ భారత్ నగర్ కాలనీ అధ్యక్షులు జాజుల నగేష్, దేవాలయం అధ్యక్షులు పగడాల వెంకటేష్ యాదవ్, సల్ల ప్రభాకర్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి,అన్య వెంకటేష్,వేముల దుర్గ రెడ్డి,కుంచాల చలపతి రావు,అన్నపు రెడ్డి వెంకట్ రెడ్డి,కోమిడి మధుసూదన్ రెడ్డి,నర్సింహ చారి,గుండ్లపల్లి నిర్మల,పంగ నర్సింహ రెడ్డి,మధనం లక్ష్మి బాయి,సాగ మంచి సావదమ్మ,సల్ల ప్రతాప్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

- మహిళా పురస్కారాల ప్రదానోత్సవంలో పాల్గొన్న కేటీఆర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి జన సంఘర్షణ :**
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్లో మహిళల సేవలను గౌరవిస్తూ ఘనంగా మహిళా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకురాలు బొబ్బా నవతారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజ రయ్యారు. కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన మహిళలను సత్కరించి పురస్కారాలు అందజేశారు. సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని, వారి ప్రతిభకు సరైన గుర్తింపు లభించాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం మరియు సమాజం కలిసి పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా వేడుకలను జరుపుకున్నారు. మహిళల అభివృద్ధి, స్వావలంబన కోసం ఇలాంటి కార్యక్రమాలు ప్రేరణగా నిలుస్తాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. మహిళల సాధనలను గుర్తిస్తూ వారికి మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళా సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు మరియు స్థానిక మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ పురస్కారాల ప్రదానోత్సవం చందానగర్ ప్రాంతంలో ప్రత్యేక

# మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆదర్శంగా నిలవాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్
- కలెక్టరేట్లో ఘనంగా మహిళ అంతర్జాతీయ దినోత్సవం
- ప్రతిభ కనబరిచిన మహిళలకు ఘన సత్కారం





**కొత్తగూడెం జన సంఘర్షణ :**
మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా, తమలోని ప్రతిభను వెలికితీసి అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్థానిక జిల్లా కలెక్టరేట్ భవన సముదాయం నందుగల మీటింగ్ హాల్లో జిల్లా సంక్షేమ అధికారిని స్వర్ణలత లెనినా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా మహిళా సాధికారత అనేది కేవలం ఒక నినాదం కాదని, అది సామాజిక అవసరమని పేర్కొన్నారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా విద్యా, వైద్య, రాజకీయ, సాంకేతిక రంగాల్లో రాణిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకుంటూ ఆర్థిక స్వాలంబన సాధించాలని ఆకాంక్షించారు.నేటి ఆధునిక కాలంలో మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతూ ఆకాశమే హద్దుగా రాణిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మహిళలు స్వయం ఉపాధి, విద్య, వైద్యం మరియు రాజకీయ రంగాల్లో చూపుతున్న చొరవ అభినందనీయమన్నారు. ప్రభుత్వం మహిళా సాధికారత కోసం అనేక పథకాలను ప్రవేశపెడుతోందని, వాటిని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా మరియు సామాజికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. జిల్లా సంక్షేమ అధికారిని గారిని మాట్లాడుతూస్వర్ణలత లెనినా గారు మాట్లాడుతూ.. జిల్లాలో మహిళల రక్షణ, శిశు సంక్షేమం మరియు అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ గారి మార్గదర్శకత్వంలో మహిళా సాధికారత కోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ గారు కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో ఉన్న మహిళా కార్పొరేటర్లను, నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులను, వివిధ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మహిళలను మెమెంటో, శాలువా, సర్టిఫికెట్లతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొట్టడం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు శ్రీలత, జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, జిల్లాస్థాయి మహిళా అధికారులు, జిల్లాలోని అంగనవాడి సిడిపివోలు , సూపర్వైజర్లు, టీచర్లు,డిసిపియు, సిడబ్ల్యుసి, సిహెచ్ఎల్, మిషన్ శక్తి, డిఎచ్యు, పోషణ అభియాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట..!


-మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ జన సంఘర్షణ**
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి అన్ని రంగాలలో మహిళలకు పెద్దపీట వేస్తున్నారని ఉప్పల్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.మన భగాయత్ లో నేను కార్పొరేటర్ గా ఉన్నప్పుడే కమ్యూనిటీ హాల్, క్రీడా ప్రాంగణం, రోడ్లు ఇతర అభివృద్ధి పనులకు రూ.50 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లుగా తెలిపారు. అతి త్వరలోనే పనులు సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రారంభం కానున్నట్లుగా చెప్పారు.మహిళలకు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సుమారు 50 శాతం వరకు రిజర్వేషన్లు కల్పించి పరిపాలనలో భాగస్వామ్యం చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు.ఇదే కాకుండా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ స్వయం సంవృద్ధిని సాధించాలనే లక్ష్యంతో వారికి అన్ని రంగాల్లోనూ ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా చెప్పారు.రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని తెలిపారు.ఉప్పల్ భగాయత్ హెచ్ఎండీఏ లే అవుట్ లో అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు రజితాపరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈకార్యక్రమంలో మేకల మధుసూదన్ రెడ్డి,సుజాత రెడ్డి,స్వప్న,రవళి,లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,స్వాతి రెడ్డి,మహిళలు పాల్గొన్నారు,

విలేకరులు కావలేను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుతున్న
జన సంఘర్షణ దిన పత్రికలో పనిచేయుటకు
జిల్లాల వ్యాప్తంగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గల
వారికి ఆర్.సి. ఇంచార్జీలు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సహం కలిగిన యువతి,
యువకులు కావలేను. సీనియర్‌లకు ప్రాధాన్యత ఇవ్వబడును



వివరాలకు సంప్రదించండి 63050 26524

Printed, published and owned by Rachamallu Madhavi Printed at Kranthi Printing Press, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : Rachamallu Madhavi. RNI Reg No :tel/2024/89323, Cell 6305026524, Email:janasangarshana@gmail.co